
ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 5 | మార్చి | 2025 | పేజీలు: 4

## ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు

ఎల్లారెడ్డి మార్చి -4(ప్రజా జ్యోతి) గ్రామాల్లో డ్రైనేజీలు, చెత్తచెదారం అత్యవస్తంగా మారడంతో ఈ నెల 3న ప్రజా జ్యోతిలో గ్రామాల్లో పడకేసిన పాలన అనే శీర్షికన కథనం ప్రచురించింది. మండలంలోని హాజీపూర్ తండా గ్రామంలో డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండడంతో మంగళవారం హాజీపూర్ తండా గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి ఎల్లారెడ్డి ఇంచార్జ్ ఎంపీడీవో ప్రకాష్ డ్రైనేజీలను పారిశుద్ధ్యం చేయించారు. డ్రైనేజీలో నిండిన చెత్తాచెదారం పిచ్చి మొక్కలు, గడ్డి, మురికి నీరు పేరుక్కుపోవడంతో దుర్వాసన, దోమలు వ్యాప్తి చెందిన డ్రైనేజీలను పారిశుద్ధ్య పనులు చేయించారు.


ప్రజాజ్యోతి
గ్రామాల్లో
పడకేసిన పాలన!

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న
# ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు




### మూడు పువ్వులు ఆరు కాయలు
### వడ్డీలకి అప్పులు ఇచ్చి తర్వాత వేధింపులు
### అధిక భారంతో సతమతమవుతున్న సామాన్యులు
### వారాలు నెలల పేరిట ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల పేరుతో జోరుగా వడ్డీ వ్యాపారం.. ప్రభుత్వ కట్టడి కనుమరుగు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 4.** జిల్లా కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అక్రమ వడ్డీ వ్యాపారం రోజురోజుకు పట్టించుకునే వారు లేక సామాన్య మధ్యతరగతి కుటుంబాలే వీరికి ఆదాయం, వార వారం నెల నెల రాత్రి పగలు తేడా లేకుండా వడ్డీకి డబ్బులు ఇవ్వడం వసూలు చేయడం అలవాటుగా మారిన వైనం..?

**గతంలో ఇలాంటి ఫైనాన్స్ లు..!**

గతంలో మైక్రో ఫైనాన్స్ సంస్థ పేరిట వార వారం అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి కట్టలేకపోయినా బాధితులు ఎందరో ఆత్మహత్యలు చేసుకున్న సంగతి తెలిసిందే. అది మరవక ముందే కొన్ని రకాల వడ్డీ వ్యాపారం సంబంధించిన ఫైనాన్స్ లు, వడ్డీ వ్యాపారస్తులు లోన్లు ఇస్తామంటూ పేద మధ్య తరగతి వాళ్ళని చురుగ్గా తీసుకుంటూ వ్యాపారం కొనసాగిస్తున్నారు. వారికి ఒక్కోసారి డబ్బులు ఇవ్వక పోయేసరికి బాధితుల ఇంటికి వెళ్లి ఇస్తే కానీ మీ ఇంటి దగ్గర నుండి వెళ్ళము లేకపోతే గ్రూపులో ఎంతమంది ఉంటే కలిపి కట్టాలి. అంటూ వేధింపులకు గురి చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. వీరిని కట్టడి చేయకపోతే మాకు ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారు. ప్రభుత్వం ఇకనైనా వీరిని కట్టడి చేయాలని కోరుతున్నారు. గతంలో కనుమరుగు అయిపోయిన సందర్భంలో డ్వాక్రా సంఘాల ద్వారా బ్యాంకుల లింకేజీ నుండి అప్పులు ఇవ్వడం ప్రారంభించింది. మధ్యతరగతి

..మిగతా 2లో

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

రెంజల్, మార్చ్ 04(ప్రజాజ్యోతి): రెంజల్ మండలం కేంద్రంలోని దూపల్లి గ్రామంలో మంగళవారం రోజున స్థానిక ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల సంఖ్య నేటి రోజున 56గా నమోదు కావడం జరిగిందన్నారు. అదేవిధంగా కూలీల సంఖ్యను ఎక్కువ మోతాదులో పెంచే క్రమంలో పని చెయ్యాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు తెలియజేశారు. అనంతరం పని జరిగే ప్రదేశంలో మంచినీటిని మరియు గ్లూకోజ్ ప్యాకెట్లను టెంట్లను అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు తెలియజేశారు.



### సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా
# యూజీసీ గైడ్ లైన్స్

- వర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేసే కుట్రలు
- ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యులు రఘురాం
- రాష్ట్రాల హక్కులను కాల రాసే నిర్ణయాలు
- యూజీసీ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలి

4

# లక్ష్యంతో ముందుకు సాగాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు

**ధర్పల్లి (ప్రజా జ్యోతి) 4 మార్చి** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు అన్నారు మండల కేంద్రంలోని సోమవారం రోజు సాయంత్రం లిటిల్ హార్ట్స్ హై స్కూల్ నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు( ఫేర్వెల్ పార్టీ) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వరకు ఒకే పాఠశాలలో విద్యార్థులు కలిసి చదవటం ఒక మధుర జ్ఞాపకం అని ఆయన గుర్తు చేశారు కళాశాల విషయానికి వచ్చేసరికి ఎవరి దారిలో వారు ప్రయాణించవలసి ఉంటుందని అన్నారు ఎవరు ఎక్కడ చదివిన తల్లిదండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు గ్రామీణ ప్రాంతంలో పాఠశాల నెలకొల్పిన లిటిల్ హార్ట్స్ పాఠశాల యాజమాన్యం ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిందని




ఆయన అన్నారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని ఆయన గుర్తు చేశారు పాఠశాల యాజమాన్యం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని విలువలతో కూడిన విద్యను అందించడం అభినందించదగ్గ విషయమని పొగిడారు పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం వెనక ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కూడా ఉందని అన్నారు పాఠశాల పై నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమను ఇంతకాలం ఆదరించడం సంతోషకరమని అన్నారు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మునుముందు కూడా వారి ఆశయాలకు అనుగుణంగా మంచి విద్యను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాధన డైరెక్టర్లు లాబిశెట్టి మహేష్ అంకం గంగా నరసయ్య ప్రశాంత్ అతిథులుగ వీజన్ పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కాలనీ వాసులు

**ఎల్లారెడ్డి మార్చి 4 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని రెండవ వార్డు పరిధిలోని బీసీ కాలనీలో నెలకొన్న పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఆ కాలనీవాసులు స్థానిక మున్సిపల్ కమిషనర్ మహేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా రాబోయే రోజుల్లో వార్డు పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ మహేష్, మున్సిపల్ ఏఈ వినోద్ లకు వినతి పత్రం ద్వారా తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన అధికారులు త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీనివ్వడం జరిగింది.కార్యక్రమంలో కాలనీవాసులు మహేష్, లింబ్యా నాయక్, సాయి, ప్రకాష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఎల్లారెడ్డి సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు

**ఎల్లారెడ్డి మార్చి 4 (ప్రజా జ్యోతి)** జనతా పార్టీ అభ్యర్థి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య ఘన విజయం సాధించడంతో మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద బిజెపి నాయకులు టపాకాయలు కలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. మల్క కొమరయ్యకు సహకరించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజేష్, మండల అధ్యక్షులు పెద్దెడ్లనరసింహులు, ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ దేవేందర్, మాజీ ఎంపీపీ నక్క గంగధర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కుచులకంటి,శంకర్, నాయకులు రమేష్, శివ, సాయిలు, సతీష్, కాశీనాథ్, పండరి,శ్రీను, మల్లయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు

**మొదటి పేజీ తరువాయి...**

కుటుంబాల అవసరాలను బట్టి బ్యాంకులో రుణాలు ఇస్తున్నప్పటికీ, మధ్యతరగతి పేదరిక కుటుంబాలను ఆసరా తీసుకొని మళ్ళీ రోజు రోజుకు పుంజుకుంటున్న వడ్డీ వ్యాపారం.

### అసలు ఈ వ్యాపారం పై కట్టడి..?

మధ్యతరగతి రోజువారి కూలీలు కార్మికులు య-ువకుల వాళ్లే వీరికి వ్యాపారం. రోజుకు రూ 10 నుండి రూ20ల చొప్పున వడ్డీకి అప్పులిచ్చి చక్ర వడ్డీ వసూలు చేస్తున్నారని సర్వత్ర విమర్శలు ఉన్నాయి ప్రజల అవసరాలను ఆసరగా చేసుకొని వారం వారం కట్టే విధంగా గ్రూపులను ఏర్పాటు చేయడం వారి ద్వారా పరిచయాలు పెంచుకొని వారి వ్యాపారాన్ని విస్తరించడం. సుమారు ఐదు నుంచి పదిమంది సభ్యులుగా చేర్చుతూ వారి నుండి ఏకంగా వారానికి ఒకసారి అందరి డబ్బులను ఒకరి దగ్గర పోగు చేసి వాటిని వసూలు రూపేనా కొనసాగుతున్న దందా, ఇది అదునుగా అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి అనేక విధాలుగా ఇబ్బందుల కు గురిచేస్తున్నారు.

### పెట్టుబడి లేకుండా వ్యాపారం..?

ఎలాంటి పెట్టుబడి లేకుండా నాలుగు పైసలు ఉంటే చాలు వ్యాపారాన్ని మొదలు పెట్టేయవచ్చు,ఎక్కువగా ఈ వ్యాపారం గ్రామాల్లోని సామాన్య ప్రజలను టార్గెట్ గా చేసుకొని బయట ప్రాంతాల నుంచి వచ్చి వారం వారం వ్యాపారాలు గుట్టుగా కొనసాగుతున్నాయి.ఈ వ్యాపారం లో పెసులు బాటు ఉదయము, కొందరు, సాయంత్రం వేళలో కొందరు ఇలా రోజువారి గా వసూలు చేస్తు గ్రామాల్లో చక్కర్లు కొడుతున్నారు. గడువు లోపు అప్పు తీర్చకుంటే తీసుకున్న అసలుతో పాటు లెక్క గట్టి తిరిగి అసలుగా అప్పు కట్టే విధంగా నోటు రాసుకోవడం చేస్తున్నారు.

### ముక్కుపిండి వసూలు..?

వీరికి కిరాణా సముదాయాలు, కూరగాయల వ్యాపారస్తులు, చిన్న వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని వడ్డీ వ్యాపారులు అప్పులుగా ఇస్తూ దందా కొనసాగిస్తున్నారు. అయితే కొన్నిసార్లు అప్పు వసూలు చేసే సమయంలో గొడవలు జరిగిన సందర్భాలు లేకపోలేదు, అదేవిధంగా సొమ్ము కట్టలేని వ్యాపారులు మాకం మారుస్తున్న సందర్భాలు అనేకంగా ఉన్నాయి. కొంత మంది బాధితులు ఎళ్ళి ఎల్లక డబ్బులు చెల్లించలేమని ఎంత వేడుకున్న వినిపించుకోకుండా వాళ్ళ ఆత్మాభిమానం భంగం కలిగేలా ప్రవర్తించడం వీరి నైజం, ఏది ఏమైనా తమ డబ్బులు వసూలు చేసుకునేందుకు ఎంతటి ఒత్తిడినైనా తీసుకువచ్చి ముక్కు పిండి వసుళ్ళకు పాలు పాడుతారు. జిల్లా లో పలు గ్రామాల్లో కోట్ల వడ్డీ వ్యాపారం జరుగుతున్న ఎవరి పట్టింపు లేకపోవడంతో వడ్డీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా వర్ధిల్లుతుంది. ఈ వ్యాపారాన్ని కట్టడి చేసి పేద ప్రజల ఆర్థిక దోపిడి నుంచి కాపాడలని మేధావి వర్గం భావిస్తుంది.దీని ద్వారా ప్రభుత్వానికి పెద్ద మధ్య తరగతి కుటుంబాల నుండి ఒత్తిడి పెరిగే అవకాశం కూడా రావచ్చు, ఇలాంటి వడ్డీ వ్యాపారానికి కట్టడి చేసే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వడ్డీ వ్యాపారుల నుండి వెసులుబాటు కలిగే విధంగా ప్రచార మాధ్యమాల ద్వారా, డ్వాక్రా మహిళలకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టి ఇలాంటి వడ్డీ వ్యాపారం నుండి బయటపడే మార్గాలను ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలని కోరుతున్నారు.

# కాలభైరవ ఆలయంలో ప్రత్యేక సింధూర పూజలు





**రామారెడ్డి మార్చ్ 04 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇరు గ్రామాలు ఈసన్నపల్లి, రామారెడ్డి, లో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలువబడుతూ భక్తులకు కొలిచిన వారికి కొంగు బంగారం గా మహా పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో స్వామివారికి సింధూర పూజలు పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి సేవకు పాత్రులు అవడం వలన ఆలయ సిబ్బంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామి వారిని పూలమాలతో అలంకరించి ప్రత్యేక పూజలను జరిపించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్, ఆర్యవైశ్య సత్రం చైర్మన్ గంజి సతీష్ గుప్తా, పడిగల రాజేశ్వర్ రావు, కిరణ్ కుమార్ రెడ్డి, రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, ఆలయ ఈవో ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, భాను సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మకు బోనాలు





**నాగిరెడ్డిపేట్,మార్చి4(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలో ఆత్మకూరు,తాండూర్ గ్రామాలల్లో గౌడ కులస్థులు,గ్రామస్థుల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మకు మంగళవారం ఘనంగా బోనాలను నిర్వహించారు.ఈ సందర్బంగా ఆత్మకూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్టించి కళ్యణమహెూత్సవంను,బోనాలను నిర్వహించారు.తాండూర్ లో తృతీయ వార్షికోత్సవం సందర్బంగా గౌడ కులస్థులు బోనాలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేకంగ అలంకరించిన బోనాలు తీసి మహిళలు మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్బంగా మాజీ జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్రెడ్డి పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు,గ్రామస్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ జూలాజికల్ పార్క్ సందర్శించిన గురుకుల విద్యార్థులు




**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 04** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు మంగళవారం పీఎం శ్రీలో భాగంగా హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ ను సందర్శించారు. ఈ సందర్భంగా నెహ్రూ జూలాజికల్ పార్క్ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేసినట్లు అధ్యాపకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# లైన్మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సన్మాన కార్యక్రమం





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 4.** లైన్మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కామారెడ్డి టౌన్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో అన్మన్నెడ్,ఆర్టీషన్స్, జేఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ ఐ, ఎస్ఎల్ఐ, ఎఫ్ఎం లను ఘనంగా సన్మానించడం జరిగిందని కామారెడ్డి విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ నీల శ్రవణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో అన్మన్నెడ్,ఆర్టీషన్స్, జేఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ ఐ, ఎస్ఎల్ఐ, ఎఫ్ఎం లు సంస్థాభివృద్ధికి అందిస్తున్న అపరిమిత సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో వారికి మరిన్ని అవకాశాలు అందించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు అహర్నిశలు కష్టపడే ఈ కార్యదక్షుల సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, లైన్మెన్‌లు తమ అనుభవాలను పంచుకుని, సంస్థ పురోగమించేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) ప్రభాకర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ చైతన్య, అలాగే ఏఈ లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## గ్రామాన్ని సందర్శించిన మండల ప్రత్యేక అధికారి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 4.** ఇస్రోజీవాడి గ్రామానికి మండల ప్రత్యేక అధికారి ప్రత్యేకంగా కార్యక్రమాన్ని చేపట్టారు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వాటర్ ట్యాంక్, నర్సరీ, పల్లెప్రకృతి వనం, గ్రామంలోని శానిటేషన్ గురుంచి తెలుసుకొని వాటి అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందనీ మండల ప్రత్యేక అధికారి కామారెడ్డి ఎంపీడీవో నాగవర్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, పంచాయతీ కార్యదర్శి దుబ్బాక కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం చెట్లు నరికివేత

### జరిమానా విధించిన అధికారులు



**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 04** పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని కాటేపల్లి గ్రామానికి వెళ్లే దారిలో సబ్ స్టేషన్ పక్కన రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను నరికి వేయడం వలన 40,000 రూపాయలను జరిమానా విధించినట్లు ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహార కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. అయితే విద్యుత్ తీగలకు అడ్డు వస్తున్నాయనే కారణంతో ఆ చెట్లను నరికి వేశారు. వృక్షాలు మళ్ళీ చిగురించేందుకు వీలు లేకుండా మొదళ వరకు నరికి వేశారు. హరితహారం చెట్లు నరికివేతకు గురి కావడం వలన ఉన్నత అధికారులు స్పందించి డి ఎల్ పి ఓ నాగరాజు, ఎంపీడీవో లక్ష్మి కాంత్ రెడ్డి, అటవీ అధికారులు స్పందించి విచారణ చేపట్టారు.చెట్లు నరికి వేసిన బాల శేఖర్ కు మంగళవారం మండల అధికారులు,అటవీశాఖ అధికారులు కలిసి 40 వేల రూపాయలను జరిమానా విధించారు.చెట్లను నరికి వేసిన స్థానంలో 12 ఫీట్ల గల ఎత్తు గల 40 మొక్కలను వారం రోజులో నాటాలని ఆదేశించారు.నాటిన మొక్కలకు ఆరు నెలల వరకు రక్షించాలని ఆదేశించారు. హరితహారంలో నాటిన చెట్లను ఎవరైనా నరికితే వారికి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.



# ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి

## ఎడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 04ఉపాధి హామీ పనిలో కూలీల సంఖ్య పెంచాలి అని ఎడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పెద్ద కొడపగల్ మండలములోని శివపూర్ గ్రామములో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒకరికి ఉపాధిహామీ పని కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొలతల ప్రకారం కూలి డబ్బులను చెల్లించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపిడిఓల సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా మాచారెడ్డి ఎంపీడీవో

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చి 4.** జిల్లా పరిషత్ కామారెడ్డి కార్యాలయం లో మంగళవారం ఎంపీడీవోల సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, జిల్లా పరిషత్ ఎన్నికల అధికారి బి చందర్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం కామారెడ్డి జిల్లా 2025- 2027 సం.కొరకు కార్యవర్గ ఎన్నికలు నిర్వహించరు. ఎంపీడీవో ల సంఘం జిల్లా కార్యవర్గం ను జిల్లాలోని ఎంపిడిఓ లు సమావేశం అయి నూతన జిల్లా కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చందర్ నాయక్ తెలిపారు.అధ్యక్షులుగా మాచారెడ్డి మండల ఎంపీడీవో టీవీఎస్ గోపి బాబు, ప్రధాన కార్యదర్శిగా ఎం సంతోష్ కుమార్ ఎంపీడీవో సదాశినగర్ , కోశాధికారిగా శ్రీ ఎల్ రాజేశ్వర్ ఎంపీడీవో గాంధారి, ఉపాధ్యక్షులుగా రాణి ఎంపీడీవో మద్నూర్, జాయింట్ సెక్రటరీగా కమలాకర్ ఎంపీడీవో పిట్లం, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీడీవో తాడ్వాయి, నాగవర్ధన్ ఎంపీడీవో కామారెడ్డి, శ్రీనివాస్ ఎంపీడీవో జుక్కల్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి చంద్రనాయక్ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.



# సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా యూజీసీ గైడ్ లైన్స్

### వర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేసే కుట్రలు

### ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యులు రఘురాం

### రాష్ట్రాల హక్కులను కాల రాసే నిర్ణయాలు

### యూజీసీ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా రాష్ట ప్రభుత్వం నిర్ణయం చేయాలి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 4.** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థని, కేంద్రం తన సొంత ఎజెండాను వర్సిటీలలో అమలుపరిచేందుకు కుట్రలు చేస్తుందని, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన యూజీసీ నూతన మార్గదర్శకాలు రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు రఘురాం అన్నారు.

మంగళవారం కామారెడ్డి డిగ్రీ కాలేజ్ ముందు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన విలేకరులో సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు రఘురాం మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా వ్యవస్థను దెబ్బతీసే విధంగా పాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. దానిలో భాగమే విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తూ జాతీయ విద్యా విధానం పేరుతో విద్య కాషాయికరణకు పూనుకున్నారని ఆరోపించారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల ఆచార్యుల నియామకాలు, పదోన్నతి కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణ పేరిట యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) జనవరి 6న ముసాయిదా డ్రాఫ్ట్‌ను విడుదల చేసిందని, విద్యలో కేంద్ర, రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ దాని స్ఫూర్తికి విరుద్ధంగా ఈ ముసాయిదా ప్రతిపాదనలు ఉంటూ రాష్ట్రాల హక్కులను, నిర్ణయాధికారాన్ని బలహీన పరుస్తూ మొత్తంగా ఫెడరల్ స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగ మూల సూత్రాలకు వ్యతిరేకంగా ఉందని మండిపడ్డారు. పూర్తిగా గవర్నర్ చేతిలో వీసీల నియామకాలు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఇప్పటి వరకూ వైస్ ఛాన్సలర్ (వీసీ)ల నియామకాలకు రాష్ట ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో సెర్చ్ కమిటీ వేస్తూ వస్తోందని, ఈ కమిటీలో ముగ్గురు సభ్యులు యూజీసీ ప్రతినిధి, రాష్ట ప్రభుత్వ ప్రతిపాదించిన సభ్యుడు, యూనివర్సిటీ కౌన్సిల్ ప్రతినిధి ఉంటున్నారని, ఈ సెర్చ్ కమిటీ సీనియారిటీ, అర్హతలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ముగ్గురు పేర్లను సూచిస్తుంది. ఆ ముగ్గురు పేర్లను రాష్ట ప్రభుత్వం గవర్నర్‌కు పంపుతుందని, ఆ ముగ్గురిలో ఒకరిని గవర్నర్ వీసీగా ఎంపిక చేస్తారు. కానీ ఇప్పుడు యూజిసి 2025 సవరించిన నియమాలు వైస్ ఛాన్సలర్ల ఎంపికలో రాష్ట గవర్నర్లకు ఎక్కువ అధికారాన్ని ఇస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ యూజీసీ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట యూనివర్సిటీలు రాష్ట అసెంబ్లీ చట్టం ద్వారా ఏర్పాటు చేయబడతాయని రాష్ట ప్రభుత్వమే యూనివర్సిటీలకు నిధులు కేటాయిస్తుందని కానీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ల ను నియమించి ఆర్ఎస్ఎస్ భావజాలానికి చెందిన వారిని ప్రొఫెసర్లుగా రిపోర్టు చేయడానికి కుట్రలు చేస్తున్నారని దీనిని రాష్ట ప్రభుత్వాలు గమనించి వ్యతిరేకించాలని వారు అన్నారు. యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు ఉన్నత విద్యలో పూర్తిస్థాయి కార్పొరేట్ సంస్కృతిని చొప్పిస్తుందని అలాగే ఉపాధ్యాయులకు నిర్దిష్ట బోధన సమయం ప్రస్తావించలేదని, 'నెట్' అవసరం లేకుండా 'మాస్టర్స్ డిగ్రీ' ఉంటే చాలు అంటూ 55 శాతం మార్కులతో మాస్టర్స్ సాధించిన వారిని యూజీసీ%-%నెట్‌లో అర్హత సాధించకపోయినా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నేరుగా నియమించుకోవచ్చని పేర్కొనడం బాధాకరమని అన్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం ఒకొక్కటిగా తన అధీనంలోకి తీసుకుంటూ రాష్ట్రాలపై తన విధానాలను బలవంతంగా రుద్దుతోందని దుయ్యబట్టారు. ఇప్పటికే తమిళనాడు, కేరళ వంటి అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వాలు గవర్నర్‌లతో వీసీల నియామకం పై వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నాయని, ఆ రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకొని కేంద్రంపై, యూజీసీ వత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కామారెడ్డి జిల్లా కన్వీనర్ శివప్రసాద్,నాయకులు నవీన్ కృష్ణ, గణేష్ ,నవీన్ పవన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం







**నాగిరెడ్డిపేట్,మార్చి4(ప్రజాజ్యోతి):** స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది.మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ లో స్వయం స్వపరి పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులుగా రిచన,పిడిగా సంజయ్,అటెండర్ గా సాయిరాం తో పాటు మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా వారి వారి పాత్ర నిర్వహించారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.ముఖ్యంగా పదవ తరగతి చదివే విద్యార్థులకు వారి పై చదువులకు తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు మరియు వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరు ఉత్తీర్ణులు కావాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలియజేశారు.